తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం

# నల్లగొండ జిల్లా రాజపత్రము

ఎక్స్ట్రార్డినరి

# NALGONDA DISTRICT GAZETTE

EXTRAORDINARY

Published by authority

NOTIFICATION BY GOVERNMENT

No. 32 NALGONDA SATURDAY Dt.24-04-2021

ఫారం -6

(చట్టం-30/2013 లోని సెక్షన్ 11(1) లోని సబ్ రూల్ – 1 రూల్ 19 ప్రకారం)

మరియు

(ఆక్ట్ నెం. 21 ఆఫ్ 2017 తెలంగాణ ప్రభుత్వం గెజిట్ పబ్లికేషన్ నెం. 22 తేది 17-05-2017 ప్రకారం)

కలెక్టర్, సంయుక్త కలెక్టర్, స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ), స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (భూసేకరణ)

G/2224/2021

## ప్రాధమిక నోటిఫికేషన్

ఫైల్ నెం. F/412/2021, తేది: 24.04.2021

తేది: -04.2021

తెలంగాణ ప్రభుత్వం/జిల్లా కలెక్టర్, నల్గొండ గారి ఆదేశానుసారం నల్గొండ జిల్లా, చింతపల్లి, గ్రామము చింతపల్లి మండలం విస్తీర్ణం ఎ. 8.21 గుంటల భూమి ప్రజా ప్రయోజనార్థం నిమిత్తం అనగా లింగన్న బావి గూడెం మరియు పోతులరాం తండా గ్రామాల పునరావాస మరియు పునరుద్ధరణ కొరకు భూసేకరణ నిమిత్తం ఈ దిగువ చూపిన భూమి అవసరము అయి ఉన్నదని భావించినందున భూసేకరణ పునరుపాధి, పునరావాస కల్పనకు పారదర్శకత మరియు హేతు బద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు చట్టం, 2013 లోని సెక్షన్ 11(1) అనుసరించి ప్రకటన జారీచేయనైనది.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం యొక్క ఆక్ట్ నెం. 21 ఆఫ్ 2017 గెజిట్ పబ్లికేషన్ నెం. 22 తేది 17.05.2017 ప్రకారం భూసేకరణ పునరుపాధి, పునరావాస కల్పనకు పారదర్శకత మరియు హేతు బద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు చట్టం 2013 లోని చాప్టర్-II మరియు చాప్టర్-III లను మినహాయించనైనది.

నిర్వాసిత కుటుంబాల పునరావాస, పునరుపాది అంశాలను జాయింటు కలెక్టర్ మరియు అదనపు జిల్లా మెజిస్ట్రేటు, నల్లగొండ గారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల నెం. 19, రెవెన్యూ (జే.ఎ అండ్ ఎల్.ఎ) తేది. 11.02.2015 ప్రకారము ప్రాజెక్ట్ అడ్మినిస్ట్రేటివ్ అధికారిగా నియమించబడినారు.

కావున పునరావాస మరియు పునర్నిర్మాణం కొరకు నల్లగొండ జిల్లా, చింతపల్లి గ్రామము, చింతపల్లి మండలంలో విస్తీర్ణం ఎ. 8.21 గుంటల భూమి ఈ క్రింది చూపిన విధముగా భూసేకరణ నిమిత్తం ప్రాధమిక ప్రకటన జారిచేయనైనది.

మండలం : చింతపల్లి

గ్రామము : చింతపల్లి

| సర్వే నెం / భూమి స్వభావము హక్కు స్వభావము | విస్తీర్ణము | పట్టాదారు (ప) / అనుభవదారు (అ) పేరు | తండ్రి / భర్త పేరు | భూమి పై చెట్లు / పైపు లైను / బావి/ బోరు/ ఇతరములు |
|---|---|---|---|---|
| 154<br>మెట్ట / ప్రభుత్వ భూమి<br>8.21 | 1.06 | ఆడెపు నర్సింహ్మ | అంతయ్య | |
| | 1.19 | పానుగంటి సత్తమ్మ | సత్తయ్య | |
| | 2.28 | ఆడెపు జంగమ్మ | రంగయ్య | |
| | 0.07 | పెనిపెల్లి మల్లమ్మ | వెంకటయ్య | |
| | 0.32 | మాసాని యాదమ్మ | పోషయ్య | |
| | 1.09 | మాసాని లక్ష్మమ్మ | మాసయ్య | |
| | 1.00 | గొంఢ్ల అంజయ్య | జంగయ్య | |
| మొత్తం | 8.21 | | | |

ఇట్టి నోటిఫికేషన్ భూసేకరణ భూ నిర్వాసితుల పునరావాసం మరియు పునరుద్ధరణ చట్టం; 2013 (నెం.30/2013) లోని నియమంలోని సెక్షన్ (11) 1 ప్రకారం సంబందిత భూయజమానులకు సరియైన భూనష్టపరిహారం చెల్లించుటకు గాను నోటిఫికేషన్ జారీచేయనైనది.

Scanned with CamScanner

భూమి యొక్క ప్లాను మరియు వివరములు జిల్లా కలెక్టర్, నల్లగొండ మరియు భూసేకరణ అధికారి మరియు రాజస్వమండలాధికారి, దేవరకొండ గారి కార్యాలయంలో ఉంచనైనది. సంబంధిత వ్యక్తులు ఏదైన పని దినములలో కార్యాలయ వేళలలో తనిఖీ చేసుకోవచ్చును. తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం/జిల్లా కలెక్టర్, నల్గొండ గారు రాజస్వమండలాధికారి, దేవరకొండ గారిని మరియు వారి సిబ్బందిని ఇట్టి భూసేకరణకు సంబంధించి సెక్షన్ (12) ప్రకారం పైన చూపిన భూములలో ఏదైనా ప్రదేశములో ప్రవేశించి సర్వే భూమి కొలతలు తీసుకొనుటకు మరియు ఇత్యాది పనులు చేపట్టడానికి అనుమతించనైనది.

సెక్షన్ 11 (4) ప్రకారం భూసేకరణకు ప్రతిపాదించబడిన భూమి విషయంలో జిల్లా కలెక్టర్, నల్గొండ గారి అనుమతి లేకుండా ప్రాధమిక ప్రకటన జారీచేసిన తేది నుండి ఆ ప్రకటనలో ఉదహరింపబడిన భూములకు సంబంధించి ఎటువంటి కొనుగోలు, అమ్మకం, తనఖా మొదలగు చర్యలు చేపట్టరాదు.

భూసేకరణ విషయంలో సంబంధిత భూ యాజమానులు ఏదైన అభ్యంతరములున్న యెడల చట్టంలోని సెక్షన్ 15 ప్రకారం జిల్లా కలెక్టర్, నల్లగొండ/ రాజస్వమండలాధికారి, దేవరకొండ గార్లకు లిఖిత పూర్వకంగా తెలియచేయవలసి ఉన్నది. ఇట్టి ప్రకటన జారీచేసిన (60) దినముల లోపల ఏమైనా అభ్యంతరములున్న యెడల వారి అభ్యంతరములు లిఖిత పూర్వకంగా తెలియచేయవలసి ఉన్నది.

సం./-

ప్రశాంత్ జె.పాటిల్, ఐ.ఏ.యస్.,

జిల్లా కలెక్టర్, నల్గొండ

Scanned with CamScanner